# ఇన్‌సెక్యూరిటీ

- జింద్యాం వెంకటస్వామి బాబు



ఆఫీసు నుండి రూమ్‌కి వెళుతున్నప్పుడు రామ్మోహన్‌కి హఠాత్తుగా వినయ్ గుర్తుకొచ్చాడు. 'వాడిని కలిసి పది రోజులయిపోయింది. ఓసారి వెళ్ళి చూసొస్తే బాగుంటుందేమో' అనుకున్న వెంటనే బస్సెక్కేశాడు.

వినయ్, రామ్మోహన్‌లు కాలేజీలో క్లాస్‌మేట్స్. అప్పట్లో ఒకే రూమ్‌లో ఉండి చదువుకున్న వారిద్దరూ ఉద్యోగాలు వచ్చాకే విడిపోయారు.

రామ్మోహన్ తను పని చేస్తున్న చిట్ ఫండ్ కంపెనీకి దగ్గరగా ఉంటుందని సిటీకి ఓ మూలకి మకాం మారిస్తే, తాను పార్ట్‌టైమ్ లెక్చరర్‌గా పని చేసే కోచింగ్ సెంటర్‌కి దగ్గరగా ఉండాలని సిటీ మధ్యలోనే ఉండిపోయాడు వినయ్.

ఆది వారాల్లో, సెలవు రోజుల్లో వాళ్ళు కలుసుకుంటూనే ఉన్నారు. మరిప్పుడు సెలవు రోజు కాకుండానే రామ్మోహన్ వినయ్ రూమ్‌కి వెళ్ళడం ఎందుకంటే, గత ఆదివారం కూడా వెళ్ళలేకపోయాడు. రాబోయే ఆదివారం తనకు మరో ముఖ్యమైన పని ఉంది. అందుకే ఆ సాయంత్రమే అలా వెళ్ళి రాత్రి వరకూ గడిపి రావాలనుకున్నాడు.

ఇరవై అయిదు నిమిషాల తర్వాత బస్సు దిగి వినయ్ రూమ్ వైపు నడిచాడు రామ్మోహన్.

రూమ్ చేరాక చాలా చనువుగా దగ్గరవేసి ఉన్న తలుపులు నెట్టుకుంటూ లోపలికి అడుగు పెట్టాడు. లోపలికి వెళ్ళాకే అతడు ఆ వైపు చూశాడు. వెంటనే కంగారుపడ్డాడు.

వినయ్‌కి పక్కనే ఇరవై ఏళ్ళ అందమైన అమ్మాయి కూర్చుని ఉంది !

హఠాత్తుగా ఊడిపడిన రామ్మోహన్‌ని చూసి వినయ్ కాస్త కంగారు పడ్డాడు. వెంటనే తేరుకుని "రారా మోహన్ !... రా..." అన్నాడు.

అయితే ఆ మాటలు గుండెల్లో నుండి రాలేదనీ, పెదాల చివర నుండి ఊడిపడ్డాయనీ రామ్మోహన్‌కి అర్థమైపోయింది.

అయినా అంతదూరం వచ్చాక గదిలో ఓ అమ్మాయి ఉందని వెళ్ళిపోవడం ఏదోలా అనిపించి, ఇక తప్పదన్నట్టు అతడు గది లోపలికి నడిచాడు.

"రా... కూర్చో" వినయ్ ఎదురుగా ఉన్న కుర్చీ చూపించాడు. రామ్మోహన్ కుర్చీలో కూర్చున్నాక అతడు ఆ అమ్మాయి వైపు చూపిస్తూ చెప్పాడు.

"ఈమె పేరు మృదుల. బి. కామ్. ఫైనలియర్ చదువుతోంది. మాకోచింగ్ సెంటర్‌కి ట్యూషన్‌కి వస్తూ ఉంటుంది."

వినయ్‌కి ఆ అమ్మాయితో ఎలా పరిచయం అయి ఉంటుందో అర్థమైపోయింది రామ్మోహన్‌కి.

అప్పుడే వినయ్ ఆ అమ్మాయి వైపు తిరిగి చెప్పాడు వీడు నా స్నేహితుడు —రామ్మోహన్, ఇద్దరం ఎం. కాం. కలిసే చదువుకున్నాం."

ఆమె నమస్కరిస్తే, అతడు ప్రతి నమస్కారం చేశాడు.

వినయ్ అతడివైపు పూర్తిగా తిరిగాడు. "ఏమిట్రా విశేషాలు ? పోయిన ఆదివారం రాలేదేం ?" అడిగాడు.

"గత ఆదివారం రాలేకపోయాననీ, వచ్చే

## పుట్టినరోజు హడావిడి



ఈ శతాబ్దానికి చివరి పుట్టినరోజునాడు ఏడు సముద్రాల అవతలున్న తన ప్రియుడు హాస్సేన్ ను కూడా స్వయంగా పార్టీకి పిలవాలనుకుంది మనీషా కొయిరాలా. ఓ వారమంతా ప్రపంచయాత్ర చేస్తూ ఆ పండుగ చేసుకోవాలని ఇద్దరూ తీర్మానించుకున్నారు. అన్ని ఏర్పాట్లు అయిపోయాయి. ఇక బయలుదేరాలి అనుకుంటుండగా అప్పుడు మొదలైంది హడావుడి! ఏమీలేదు. పాస్‌పోర్టు తదితర డాక్యుమెంట్లు కనబడలేదని న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్ కొచ్చాక చూసుకుందిట కొయిరాలా. అంతే! బీపీ పెరిగింది. అవన్నీ ముంబయిలో మరచిపోయి వెళ్ళింది మరి! ఓ రోజంతా అలా ఎయిర్‌పోర్ట్‌లోనే ఎదురు చూస్తూ గడపాల్సొచ్చిందట, అవి చేతికందేవరకూ!

## ఇప్పుడూ అంతే!

ఎవరి సంగతనుకుంటున్నారు? స్నేహితురాళ్ళకోసం ఇతరులతో గొడవ పడటం ఎక్కువట రాణీ ముఖర్జీకి. స్కూల్ కెళ్ళే రోజుల్లో... అంటే సెవెన్త్ క్లాస్ లో తమ క్లాసులో చేరిన ఓ కొత్త వ్వమ్మాయిని అల్లరి చేసేవాడట ఒక అబ్బాయి. ఓ రోజు ఆ కొత్త స్నేహితురాలు తరగతిలోనే అందరి ముందూ ఏడ్చేసిందిట తట్టుకోలేక. ఇక చూస్కోండి, మన హీరోయిన్ విజృంభించేసి చెడామడా తిట్టి పోసిందట. వెలవెలబోయిన ఆ కుర్రాడు మరి నోరెత్తలేదుట. ఇప్పుడు కూడా రాణి అరుస్తుంది గాని మనుషులూ సందర్భాలూ వేరే! అంతేనా రాణీ?



ఆదివారం కూడా రాలేననే ఇప్పుడు రావడం."

"వచ్చే ఆదివారం ఏదయినా పని ఉందా ?"

"అతడు నిలువుగా తలాడించాడు" మా కొలీగ్ ఇంట్లో చిన్న ఫంక్షన్ ఉంది. తప్పక అటెండ్ కావాలి."

'అలాగా' అన్నాడు వినయ్.

ఆ తర్వాత మాటలు ఆగిపోయాయి. ముగ్గురి మధ్యా ఒక్కసారిగా నిశ్శబ్దం వచ్చి చేరి గాఢతను సంతరించుకోసాగింది.

అందుకు కారణం అర్థమయినట్టు ఆమె లేచింది. "నేనిక బయల్దేరుతాను".

అదే మంచిదనుకున్నాడేమో వినయ్ తలాడించాడు. "అలాగే ! రేపు కలుద్దాం" చెప్పాడు ఆమెతో.

మృదుల పుస్తకాలు అందుకున్నాక 'వెళ్ళొస్తా' అన్నట్టుగా రామ్మోహన్‌కేసి నవ్వుతూ చూస్తూ తలాడించింది. అతడూ తలాడించాక తల తిప్పుకుని రూమ్‌లో నుండి బయటకు నడిచింది.



ఆమె వెళ్ళిపోయాక వినయ్ అతడితో అన్నాడు. "మృదుల ఈ మధ్యనే మా కోచింగ్ సెంటర్లో చేరింది. అకౌంట్స్ సరిగా అర్థంకావడంలేదంటే రూమ్‌కి రమ్మని చెప్పాను. పర్సనల్ ఇంట్రెస్ట్ తీసుకుని చెబితే ఫస్ట్‌క్లాస్ తెచ్చుకోగలదు."

"ఫస్ట్ క్లాస్ తెచ్చుకునే అమ్మాయికి పర్సనల్ ఇంట్రెస్ట్ తీసుకుని చెప్పడం అవసరమేరా" చెప్పాడు రామ్మోహన్.

అంతటితో మృదుల గురించిన టాపిక్ కట్ అయింది.

వినయ్ మామూలు మూడ్‌లోకి వచ్చేశాడు.

"వచ్చే ఆదివారం నువ్వా ఇటు రావడం లేదు కాబట్టి నేను వరంగల్‌కి వెళ్ళి వచ్చేస్తాను... అన్నట్టు మీ ఇంట్లో చెప్పాల్సిందేమయినా ఉందా?"

"చెప్పాల్సిందంటూ ఏమీలేదు. నీకు వీలయితే మా ఇంటి వరకూ వెళ్ళి మావాళ్ళను చూసిరా."

"అలాగే."

వాళ్ళిద్దరిదీ ఒకే ఊరు. అయితే ఆ పట్టణంలో ఉన్నప్పుడు వాళ్ళకు పరిచయం మాత్రమే ఉండేది. ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సంపాదించి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసేప్పుడు పరిచయం స్నేహంగా మారి ఒకే రూమ్‌లో కలిసి రెండేళ్లు ఉండేలా చేసింది.

మరి కాసేపు అవీ ఇవీ మాట్లాడుకున్నాక "భోంచేసి వద్దాం పదరా" అన్నాడు వినయ్ లేస్తూ.

రామ్మోహన్ తలాడించి లేచి వినయ్‌ని అనుసరించాడు.

ఇద్దరూ రోడ్ మీద నడుస్తూ ఉన్నప్పుడు వినయ్ నిట్టూరుస్తూ అన్నాడు.

"ఈ మెస్ భోజనాలు మనకి ఇంకా ఎన్నాళ్ళో కదా ?"

"నా సంగతేమోగానీ, నీకు ఈ బాధ ఎక్కువ కాలం ఉండదనే అనుకుంటున్నా. ఎందుకంటే మీవాళ్ళు ఇప్పటికే పెళ్ళి సంబంధాలు చూడడం మొదలుపెట్టేశారు కాబట్టి."

"అవునవును" అంటూ వినయ్ నవ్వాడు.

"అప్పటికే ఇద్దరూ మెస్‌కి చేరుకున్నారు.

★ ★ ★ ★

రామ్మోహన్ పని చేసే చిట్‌ఫండ్ కంపెనీలో సదాశివరావ్ అసిస్టెంట్ మేనేజర్. అతడిదీ చిన్న వయసే. ముప్పయ్యేళ్ళుంటాయి.

ఆ ఆదివారం సదాశివరావ్ కొడుకు పుట్టిన రోజు కావడంతో రామ్మోహన్ వాళ్ళింటికి గిఫ్ట్ తీసుకుని వెళ్ళాడు.

సదాశివరావ్ తన కొడుకు మొదటి పుట్టిన రోజు పండుగ కాస్త ఘనంగానే చేస్తూ బంధుమిత్రులు, ఇరుగు పొరుగుతోపాటు ఆఫీస్ స్టాఫ్ అందర్నీ పిలిచాడు. రామ్మోహన్ వెళ్ళేసరికి ఆఫీస్ స్టాఫ్ అందరూ ఉన్నారు.

అతడు వాళ్ళ దగ్గరగా వెళ్ళి మాట్లాడుతూ నిలబడ్డాడు. అలా మాట్లాడుతూ యాధాలాపంగా అటు చూడగానే అతడి కళ్ళు పెద్దవయ్యాయి.

మృదుల ఆడవాళ్ళకు కూల్ డ్రింక్స్ అందిస్తూ కనిపించింది.

ఆమె... ఆమె... ఇక్కడ ?!...

అతడు ఆమెకేసి అయోమయంగా చూస్తూ ఉన్నప్పుడే, అప్పుడే తలతిప్పి అటు చూసింది మృదుల. అతడిని చూసి ఆమె కూడా ఆశ్చర్యపోయింది. వెంటనే అతడికి దగ్గరగా నడిచి "మీరు... మీరు...?! అంటూ" ప్రశ్నార్థకంగా చూసింది.

"సదాశివరావు గారు మా చిట్‌ఫండ్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్. నేను అదే కంపెనీకి బ్రాంచ్ మేనేజర్‌ని..." నవ్వుతూ చెప్పాక, అడిగాడు ... "... మరి మీరిక్కడ?!"

ఆమె ఏదో జవాబివ్వబోయేంతలో అప్పుడే రామ్మోహన్‌ని చూసిన సదాశివరావ్ దగ్గరగా వచ్చి అడిగాడు "ఎప్పుడొచ్చారు?"

"జస్ట్ వన్ మినిట్ అయింది."

"మా మృదుల మిమ్మల్ని ఏదో అడుగుతున్నట్టుంది. కొంపదీసి ఇంతకు ముందే పరిచయం లేదు కదా?" సదాశివరావ్ వారిద్దరి ముఖాలలోకి పరిశీలనగా చూశాడు.

"ఉంది" అతడు నవ్వాడు.

"ఎలా?"

ఆమెకేసి కొద్దిగా కంగారుగా చూడడం గమనించాకే చెప్పాడు —"నా ఫ్రెండ్ లెక్చరర్‌గా పని చేసే కోచింగ్ సెంటర్‌కి వెళ్తే, వాడు 'ఫస్ట్ క్లాస్ స్టూడెంట్' అంటూ ఈమెను పరిచయం చేశాడు.

"ఓహో అలాంటి పరిచయమా ?... "సదాశివరావ్ నవ్వాడు..." నేనింకా ఏ క్రికెట్ ప్లే గ్రౌండ్‌లోనో పరిచయం అనుకుంటున్నానులే.

రామ్మోహన్ అర్థం కానట్టు ముఖం పెట్టాడు. "క్రికెట్ గ్రౌండ్‌లోనా ? ... అక్కడే ఎందుకు ?!"

"ఎందుకంటే —మా మృదుల కూడా క్రికెట్ ఆడుతూ ఉంటుంది కాబట్టి".

రామ్మోహన్ చప్పున మృదులకేసి చూశాడు. "మీరు... మీరు క్రికెట్ ఆడుతారా?"



"అవునండి ! హైదరాబాద్ ఉమెన్ క్రికెట్ టీమ్‌కి నేను వైస్ కెప్టెన్‌ని..." అన్నాక అప్పుడే కలిగిన అనుమానంతో ఆమె అడిగింది"... అయితే మీకు క్రికెట్ అంటే బాగా ఇష్టమా ?"

రామ్మోహన్ నవ్వి ఊరుకున్నాడు.

సదాశివరావ్ చిన్నగా నిట్టూర్చి అన్నాడు —"అయితే నీకూ మా రామ్మోహన్ గారి గురించి ఏమీ తెలియదన్నమాట. మరి ఈయన్ను పరిచయం చేసిన మీ లెక్చరర్ ఈయన గురించి పూర్తిగా చెప్పలేదేమో."

"చెప్పలేదు."

"అయితే నేను చెప్తాను విను. మా రామ్మోహన్ గారు ఎం. కాం. గోల్డ్ మెడలిస్ట్ అన్న విషయం పక్కన పెడితే ఈయన గత నాలుగేళ్ళుగా రంజీ ట్రోఫీల్లో ఆడుతున్నారు. చాలా మంచి బ్యాట్స్‌మెన్, రంజీ ట్రోఫీ మ్యాచ్‌ల్లో మంచి రికార్డు ఉంది. త్వరలో ఇంటర్నేషనల్ గేమ్స్‌లో ఆడే అవకాశం కూడా వస్తుందంటున్నారు. అంతకన్నా ముందే బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం రాబోతోంది...."

ఆ తర్వాత మాటలు ఆమె వినలేదు. విపరీత పేక్షాలతో అతడినే చూస్తుండిపోయింది.

అంతలో మరో గెస్ట్ రావడంతో సదాశివరావ్ "మీరు మాట్లాడుకుంటూ ఉండండి, నేనిప్పుడే వస్తాను" అంటూ అవతలికెళ్ళాడు.

అప్పటికే ఏంకా ఆమె చూపులు గమనించడంతో, కొత్త ఇబ్బందిగా అనిపించి, ఆమెను ఈలోకంలోకి వచ్చేలా చేయాలన్న ఉద్దేశ్యంతో అడిగాడు —"ఇంతకీ సదాశివరావ్ గారు మీకు ఏమవుతారో చెప్పనేలేదు."

అప్పుడే ఆమె ఈ లోకంలోకి వచ్చిపడింది. తన పరిస్థితి ఎవరయినా గమనించారోనన్నది తెలుసుకునేందుకు చుట్టూ పరిశీలించి చూస్తూనే చెప్పింది.

"మా బావగారు —ఆయన మిసెస్ మా రెండో అక్కయ్య."

"అలాగా!"

ఎవరో పిలవడంతో ఆమె అతనిని వదిలివెళ్ళింది.

పార్టీ మొదలయింది —పసివాడి చేత కేక్ కట్ చేయించారు. వచ్చిన వాళ్ళంతా 'బర్త్‌డే విషెస్' చెప్పి, పసివాడికి గిఫ్టులు అందించారు.

వచ్చిన అతిథులంతా వీడ్కోలు తీసుకునే వేళ, రామ్మోహన్ సదాశివరావ్ దగ్గర సెలవు తీసుకుని బయటకు నడుస్తుంటే మృదుల అతడిని అనుసరించి వచ్చింది.

ఆమె రాకను గమనించిన అతడు వీధిగేటు ముందు ఆగాడు.

మృదుల అతడికి ఎదురుగా నిలబడి కళ్ళల్లోకి చూస్తూ అంది —"ఇది మీకు అనవసరమైన ప్రశ్న అనిపిస్తే అనిపించొచ్చు. కానీ చాలా సేపటి నుండి నా మనసులో కదలాడి బాధపెడుతోంది. దయచేసి నా ప్రశ్నకు జవాబు చెప్పగలరా ?"

"అడగండి."

"వినయ్ మీకు స్నేహితుడు. కానీ నాకు మిమ్మల్ని పరిచయం చేసేప్పుడుగానీ, ఆ తర్వాత మీ ప్రస్తావన ఒకటీ రెండుసార్లు వచ్చినప్పుడుగానీ మీ గొప్పతనం చూచాయగా కూడా చెప్పలేదు. ఇలా ఎందుకు జరిగింది?"

అతడు ఆమె కళ్ళల్లోకి పరిశీలనగా చూస్తూ నవ్వాడు. గాఢంగా విశ్వసించాక చెప్పాడు —"ఒక్క వినయ్ మాత్రమే కాదు, ఈ ప్రపంచంలో చాలా మంది మగాళ్లు తమ భార్యలకుగానీ, గర్ల్ ఫ్రెండ్స్‌కిగానీ ఎదుటి మగాడి గొప్పతనం గురించి చెప్పడానికి పెద్దగా ఇష్టపడరు. ఎందుకంటే ... ఊహూ... ! నేను చెప్పడం కన్నా మీరు ఆలోచించి తెలుసుకోగలరనుకుంటా ఆలోచించండి చూద్దాం."

ఆమె అర నిమిషం మౌనంగా ఉండిపోయాక నెమ్మదిగా తలాడిస్తూ అంది.

"అర్థమయింది."

"చెప్పండి."

"ఇన్‌సెక్యూరిటీ."

అతడు నవ్వాడు. అలా నవ్వుతూనే బయటకు నడిచాడు.

●

## అమీషా పటేల్!



నచ్చేది: నిజాయితీ, దేశసమైక్యత, ఆరాధన (నన్ను)

అసహ్యించుకునేది: రెండురకాలుగా ప్రవర్తించేవారి హిపోక్రసీ.

భయపడేది: నన్ను సరిగా అర్థం చేసుకోరేమోనని.

చాదస్తం: పేర్లు, నంబర్ల గురించి

ఉత్సాహం కలిగేది: సవాళ్ళు ఎదుర్కోవలసి వస్తే

బలహీనత: నా కుటుంబం, షాపింగ్

బలం: నా కుటుంబం, ఉరకలు వేస్తున్న నా ఆత్మవిశ్వాసం.

సెక్సప్పీలు: నా సెన్సాఫ్ హ్యూమర్.

నా తీవ్రమైన కల్పన: మెరిసే కవచం ధరించిన వీరుడొచ్చి కష్టాల నుంచి నన్ను రక్షిస్తారని!

నా హీరో: మా నాన్న

నాకు విసుగనిపించేది: ఏమీ చెయ్యకుండా అలా కూర్చోమంటే.

స్పందన కలిగించేది: నిరాడంబరత, నిజాయితీ

నా పుట్టిన రోజు: 9 జూన్

## ఇమ్రాన్ భార్య శ్రమ దోపిడీ!

ఒకప్పటి క్రికెటర్... ఇప్పటి రాజకీయ నాయకుడు అయిన ఇమ్రాన్‌ఖాన్ పడుచు పెళ్ళాం జెమిమా పాకిస్తాన్ మహిళల శ్రమను దోచుకుంటోందని పలువురు దుయ్యబడుతున్నారు. జెమిమా పెద్ద బిజినెస్ మాగ్నెట్. "లండన్ ఫ్యాషన్ వీక్" పేరిట జెమిమా ఇటీవల ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన కోసం 760 మంది పంజాబీ (పాకిస్తాన్) స్త్రీలను పనిలో పెట్టుకున్నారు. దుస్తులపై 'చికంకారీ' అనే ప్రత్యేకమైన ఎంబ్రాయిడరీ చేయడం వారి పని. రోజుకు పన్నెండు గంటలపాటు ఆరు నెలలు చేతి పనిచేస్తే తప్ప ఒక డ్రెస్సు పూర్తికాదు. చికంకారీతో తయారైన డ్రస్సు వేలరూపాయల్లోనే ఉంటుంది. సామాన్యులకు అందుబాటులో లేని ఈ వస్త్రాలను సామాన్యుల చేత చేయించుకొని వారి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా జమిమా మాత్రం లాభాలు ఆర్జిస్తున్నారని ఆమె ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు.

